# విపత్తులను ఎదుర్కొనే సత్తా భారతీయ నగరాలకు లేదు

విజయవాడ మనంన్యూస్ : భారతీయ నగరాలుఎదుర్కోంటున్న అతి పెద్ద విపత్తులలో వరదలు ,భూకంపాలు ఉన్నయని ,ప్రమాద స్థాయి ఎక్కువగా ఉన్నప్పటికి దేశం విపత్తులను ఎదుర్కో నేందుకు సిద్ధంగా లేదని డాక్టర్ శ్రీవల్ల కొలా ధయార్ అన్నారు.అమృత యూనివర్శిటి మరియు ఏపిసీఆర్‌డీఏ (ఆంధ్ర ప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అధారిటీ) సంయుక్తంగా ఏర్పాటు చేసిన అర్బన్ ఇంజినీరింగ్ కన్‌స్ట్రక్షన్ ఆటోమేషన్ అండ్ సస్టైయినబిలిటీ వర్క్‌షాప్‌లో పాల్గొని విపత్తు ల నిర్వహణ,రవాణా ,గ్రీన్ కవర్ ,సస్టైయినబిలిటీ ,కన్ స్ట్రక్షన్ ,డిజైన్ రంగాల్లో భారతీయ నగరాలు ఎదుర్కొంటున్న సవాళ్ళను గురించి చర్చించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విపత్తు పునరుద్ధరణ పరంగా 10 కు 4 రేటింగ్ మాత్రమే ఇస్తామని అన్నారు.అనంతరం డాక్టర్ శ్రీవల్ల మాట్లాడుతూ అమరావతి విపత్తుల ప్రభావాన్ని ఎదుర్కొనే



అవకాశాలు అధికంగా ఉన్నప్పటికి సరైన ప్రణాళిక ద్వారా దాన్ని నివారించవచ్చుని అన్నారు.రాష్ట్రప్రభుత్వం కొండవీటి వాగు వెడల్పు చేయడం,సరైన నీటి పారుదల వసతులు కల్పించడం ద్వారా తగిన చర్యలు తీసుకుంటుందని అన్నారు.విపత్తులకు ఎక్కువగా అమరావతి నగరం ప్రభావితమయ్యే అవకాశాలున్నాయని అన్నారు.

విపత్తు ప్రమాదాలు తగ్గించే వ్యూహాలపై భారీ పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు కూడా అధికంగా ఉన్నాయన్నారు .

ఈ సదస్సులో ప్రపంచప్రసిద్ధ కన్సల్టెంట్ భాను గెజ్జల,స్వాతి పుచ్చలపల్లి ,శివ సేనరెడ్డి తదితరులు పాల్గొన్నారు..